राष्ट्रीय स्वयंसिद्ध सम्मान
एक पहल बदलाव की ओर

JSPL FOUNDATION

| Date | Media outlet | Headline | Edition | AVE |
|---|---|---|---|---|
| Oct 28 | Namaste Telangana | JSPL Foundation launches Rashtriya Swayamsiddh Samman | Hyderabad | 7680 |

## జేఎస్‌పీఎల్ నుంచి 'రాష్ట్రీయ స్వయం సిద్ధి సమ్మాన్'

హైదరాబాద్, అక్టోబర్ 27: కార్పొరేట్ల సామాజిక బాధ్యతలో(సీఎస్ఆర్) భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త నవీన్ జిందాల్‌కు చెందిన స్టీల్, విద్యుత్ ఉత్పత్తి సంస్థ జిందాల్ స్టీల్ అండ్ పవర్ (జేఎస్‌పీఎల్) దేశవ్యాప్తంగా అధునాతన పరిశోధనలు జరిపిన వారిని సత్కరించాలనే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'రాష్ట్రీయ స్వయం సిద్ధి సమ్మాన్' పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా అధునాతన పరిశోధనలు, అట్టడుగు ప్రజలను గుర్తించి వారిని సత్కరించనున్నది. వచ్చేనెల 10 లోగా jsplfoundation.co.in కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మహిళా సాధికారత, వ్యాపార దక్షత(స్టార్టప్), విద్య, వ్యవసాయం/గ్రామీణాభివృద్ధి, ప్రజాసేవ/సామాజిక సేవ, కళలు, పురాతన సంస్కృతి, జీవనోపాధి/ వృత్తి నైపుణ్యాలు, ఆరోగ్యం, ఆవిష్కరణ/సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణం అనే పది విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పది మందికి, పది సంస్థలకు రూ.లక్ష చొప్పున నగదు బహుమతిని అందచేయనున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాశ్ తివారీ తెలిపారు. జనవరి 14న న్యూఢిల్లీలో నిర్వహించనున్న సమావేశంలో ఈ బహుమతులను అందచేయనున్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 300కిపైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సీఎస్ఆర్ కింద రూ.83 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, ఈ ఏడాది ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.